భారత దార్శనికుడు వల్లభాయ్ పటేల్



వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

ఫతేనగర్/ కేపీహెచ్‌బీ కాలనీ అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సమగ్ర భారత దార్శనికుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని కాంగ్రెస్ పార్టీ భరత్‌నగర్ కాలనీ అధ్యక్షుడు మామిళ్ల వెంకటేష్, బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావులు అన్నారు. గురువారం భరత్‌నగర్ పార్కులో కాంగ్రెస్ నాయకులు, సర్దార్‌పటేల్‌నగర్‌లో స్వచ్ఛ భారత్ అభియాన్ నాయకులు వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి, సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ అభియాన్ ఛైర్మన్ కాంతరావు ఆధ్వర్యంలో జయనగర్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, కప్పును అందజేశారు.

ఉత్సాహంగా ఏక్తా దివస్ రన్



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుని ఏక్తా దివస్ రన్‌ను జేఎన్‌టీయూ నుంచి నెక్సస్‌మాల్ వరకు రన్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి సీఐ సుబ్బారావు, కేపీహెచ్‌బీ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

ఉద్యోగ విరమణ సహజం



దా.సత్యనారాయణను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు

కేపీహెచ్‌బీకాలనీ: ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ అన్నారు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ సీపీగా పని చేసి ఉద్యోగులకు విరమణ పొందిన గణపతిని జడ్సీ శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జడ్సీ ఆకాంక్షించారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల డీసీలు బండి గంగాధర్, సేవ ఇస్లావత్, జోనల్ ఈఈ చిన్నారెడ్డి, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులు డా.సత్యనారాయణ ఉద్యోగ విరమణ చేశారు. ఆయనను ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఇతర అధ్యాపకులు శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు.

వర్క్‌షాపునకు వెళ్లి వస్తానని.. వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన సాయికుమార్

బాలానగర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వర్క్‌షాప్‌నకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిన ఓ వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. ఈ ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలానగర్ సీఐ నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కోమటిబస్తీలో నివాసముండే సాయికుమార్ అలియాస్ సాయిలు బాలానగర్‌లోని ఓ వర్క్‌షాప్‌లో పని చేస్తున్నాడు. ఈ నెల 10న వర్క్‌షాపుకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పిన అతను తిరిగి రాలేదు. అతని కుమారుడు సంపత్‌కుమార్ సమీప బంధువులు, స్నేహితుల వద్ద తండ్రి ఆచూకీ కోసం వెతికాడు. అయినా ఫలితం లేకపోవడంతో తండ్రి కనిపించడం లేదని సంపత్‌కుమార్ బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. సాయిలును ఎవరైనా గుర్తుపడితే 9490617114, 8712663384 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని సీఐ నర్సింహ రాజు కోరారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

హైదర్‌నగర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యకు యత్నించిన పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళితే.. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-5 డీ మార్ట్ సమీపంలో అన్నపూర్ణ(37), భర్త ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసం ఉంటుంది. కుటుంబ పోషణ కోసం కొబ్బరిబొండాల దుకాణం నడుపుతోంది. ఇటీవల ఆమె దుకాణాన్ని తొలగించాలని అపార్ట్‌మెంట్ వాసులు ఆదేశించారు. దీంతో మనస్తాపానికి గురైన అన్నపూర్ణ శుక్రవారం వేకువజామున చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. గమనించిన స్థానికులు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కేపీహెచ్‌బీ పెట్రోలింగ్ సిబ్బంది మనునాయక్, రహీమ్ సమయానికి సంఘటన స్థలానికి చేరుకుని మహిళను రక్షించారు.మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు.

● ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం



ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కూకట్‌పల్లిలోని కార్యాలయం వద్ద నాయకులు మనోహరి, కృష్ణలు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో చంద్రమ్మ, నారాయణ, గంగన్న, లక్ష్మణ్, మహేష్, శ్రీను, రిజ్వాన, నాగమణి పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

వినూత్న ఆలోచనలను వెంచర్లుగా మార్చుకోవాలి

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డీఎం ఖాదర్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వినూత్న ఆలోచనలను విజయవంతమైన వెంచర్లుగా మార్చుకోవాలని నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్‌ఎస్‌ఐసీ) డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానవక్తగా పాల్గొన్న అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ, భారతీయ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, వర్ధమాన పారిశ్రామికవేత్తలకు ఎన్‌ఎస్ఐసీ అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ, వ్యాపార నమూనాల అభివృద్ధి, నిధుల అవకాశాల గురించి అవగాహన కల్పించిన ఈడీసీ, ఎన్‌ఎస్ఐసీ విభాగాల ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి నాగశారద, సుమారు 200మంది బీటెక్, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాపార అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అబ్దుల్ ఖాదర్

మౌలిక వసతుల కల్పనకు కృషి

● ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆదిత్యానగర్, కమలమ్మబస్తీ, జన్మభూమికాలనీ, శంశిగూడ, సాయిచరణ్‌కాలనీ, విజయనగర్‌కాలనీలో రూ.2.58కోట్లతో చేపట్టబోయే యూజీడీ, పైపులైన్ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరిశంకర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ, కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత

కొండాపూర్‌కు చెందిన అంజయ్యనగర్‌కు చెందిన సుజాతకు మంజూరైన రూ.2.70లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్

గచ్చిబౌలి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ అన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం భవిత కేంద్రంలో వల్లభాయ్ జయంతి, ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంటకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. దేశానికి వల్లభాయ్ పటేల్, ఇందిరాగాంధీలు అందించిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ సభ్యులు శివరామకృష్ణ, చౌదరి, ప్రేమ్ సింగ్, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి



వెంగళరావునగర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మియాపూర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.మత్తా దయానంద్ విజయకుమార్ అన్నారు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి వెంగళరావునగర్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షుడు వెంకటేశ్వరావు, లంబాడీ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు, గంగాదేవిపడు గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోతు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): స్టాలిన్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చెప్పారు. ఈ మేరకు శుక్రవారం స్టాలిన్‌నగర్‌లో స్థానికులతో కలిసి ఆయన పర్యటించారు. తాగునీరు, డ్రైనేజీ, ఇతర వసతులతో పాటు కాలనీలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో విడతల వారీగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేష్‌నాయక్, స్టాలిన్‌నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, స్థానిక నాయకులు హనుమంతరావు, మోహిన్, నరేష్, శ్యామల, రఘు, శ్రీను, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం



అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (ఏఎస్‌సీఏ)ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవంతో పాటు అక్టోబరు నెలలో జన్మించిన దేశ నాయకుల జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 80 ఏళ్లు పైబడిన ముగ్గురు వృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్‌సీఏ అధ్యక్షుడు వీవీ పాపారావు, ఆర్‌బీఎల్ బ్యాంకు ప్రతినిధి అనిల్‌జాదవ్ తదితరులు పాల్గొన్నారు. - మియాపూర్, ఆంధ్రజ్యోతి

● ఐటీ కారిడార్‌లో 2కే రన్



ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం ఐటీ కారిడార్‌లో శుక్రవారం 2కే నిర్వహించారు. టీహబ్ వద్ద ఈ రన్‌ను మాదాపూర్ డీసీపీ, ఇన్‌స్పెక్టర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో సుమారు 600 మంది పాల్గొన్నారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని డీసీసీ సూచించారు. - రాయదుర్గం, ఆంధ్రజ్యోతి

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు లింగంపల్లిలో హాల్ట్

గచ్చిబౌలి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే పలు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో తాత్కాలిక హాల్ట్ ఏర్పాటు చేస్తూ దక్షిణ మధ్యరైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. నేటి(శనివారం) నుంచి ఆయా రైళ్లకు తాత్కాలిక హాల్ట్ సదుపాయం ఆరు నెలల పాటు అమల్లో ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. రాజ్‌కోట్ ఎక్స్‌ప్రెస్, పోర్‌బందర్ ఎక్స్‌ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్, ముంబై ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్, పర్బానీ ఎక్స్‌ప్రెస్, పూణే ఎక్స్‌ప్రెస్‌లు లింగంపల్లి స్టేషన్‌లో ఆగుతాయని వారు పేర్కొన్నారు. ప్రయాణికుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన ఈ సదుపాయాన్ని బీహెచ్‌ఈఎల్, సంగారెడ్డి, రామచంద్రాపురం, బీరంగూడ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

వారం రోజుల్లో టెండర్లు పిలుస్తాం

● టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జీడిమెట్ల,అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): శానిటేషన్ పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామని టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. 'పనులన్నీ నామినేషన్ పైనే' అనే శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జోనల్ మేనేజర్ స్పందించారు. టెండర్లు నిర్వహించాలని టీజీఐఐసీ ఉన్నతాధికారుల నుంచి కూడా ఆదేశాలు అందాయని, వారం రోజుల్లో తప్పకుండా శానిటేషన్ టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

కోటి దీపోత్సవానికి ప్రత్యేక బస్సులు

జీడిమెట్ల,అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరంలో నిర్వహించనున్న కోటి దీపోత్సవం కార్యక్రమానికి జీడిమెట్ల డిపో పరిధి నుంచి నగరానికి ప్రత్యేక బస్సులు నడుపుతామని డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. నవంబరు 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని గండిమైసమ్మ నుంచి ఎన్టీఆర్ స్టేడియం, ఇందిరా పార్కు, ఎక్స్ రోడ్డు వరకు బస్సులు నడుపుతామన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీశైలంగౌడ్

నవీన్‌యాదవ్‌కే పట్టం: కూన

జీడిమెట్ల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామితో కలిసి శ్రీశైలంగౌడ్ శుక్రవారం షేక్‌పేట్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తెలుగు భాషా సాహిత్యాలకు

రామ్మూర్తి సేవలు ప్రశంసనీయం

నిజాంపేట,అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తెలుగు యూనివర్సిటీ వేదికగా తెలుగు భాష, సాహిత్య కళా సంస్కృతులకు రింగు రామ్మూర్తి అందించిన సేవలు అభినందనీయమని వీసీ ప్రొఫెసర్ నిత్యానందరావు అన్నారు. 33 ఏళ్ల నిబద్ధతతో తెలుగు వర్సిటీ విస్తరణ సేవ విభాగంలో అధికారిగా రామ్మూర్తి సర్వశకులూ ఒడ్డి కృషి చేశారని, ఆయన స్థానం ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. ఉద్యోగ విరమణ నేపథ్యంలో శుక్రవారం బాచుపల్లిలోని వర్సిటీ ప్రాంగణంలో రామ్మూర్తి దంపతులను ఘనంగా సత్కరించారు. వివిధ శాఖల అధిపతులు పూల మాలలతో, శాలువాలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవా విభాగం ఇన్‌చార్జిగా నియమితులైన సంగీత శాఖ అధ్యక్షురాలు డాక్టర్ బి.రాధ, పీఆర్‌ఓ శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, ప్రముఖ సాహితీవేత్తలు నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, కేపీ అశోక్ కుమార్ ప్రశంసించారు.



రామ్మూర్తి దంపతులను సత్కరిస్తున్న వీసీ, తదితరులు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, రవీందర్

పటేల్ సేవలు చిరస్మరణీయం

షాపూర్‌నగర్, అక్టోబర్ 31(ఆంధ్ర జ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయని పర్యావరణ పేమికుడు, సామాజికవేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తా సమీపంలోని నార్త్‌సిటీ పాఠశాల విద్యార్థులతో జాతీయ ఐక్యతా ర్యాలీ నిర్వ హించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గూడ ఐలయ్య తదితరులు

ఇందిరాగాంధీకి ఘన నివాళి

జీడిమెట్ల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నతమైన నేత ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడ ఐలయ్య అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భం గా జగద్గిరగుట్టలో ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వర మ్మ, యాదగిరి, సులోచన, మంగ, సాయి, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

దుండిగల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని కేవీఆర్ వ్యాలీలోని రోడ్డు నెంబరు-8లో కొత్త నిర్మించే సీసీ రోడ్డు పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రోడ్డు నెం. 8లోని సీసీ రోడ్డు పూర్తిగా గుంత లు పడి కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బంది కలుగు తోంది. కాలనీవాసులు హన్మంత్ రెడ్డిని కలిసి తమ కాలనీలోని రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి మున్సిపల్ స్పెషల్ ఫండ్ ద్వారా సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించి, శుక్రవారం శంకుస్థాపన చేశారు. పద్మారావు, మనోజ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గురవారెడ్డి, సురేష్, చంద్ర ధర్మ, హరివర్ధన్‌రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలి: ఏఐటీయూసీ

జీడిమెట్ల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేసి, ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.స్వామి, ఉపాధ్యక్షుడు ఈ.ఉమామహేష్, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్, హరినాథ్‌రావు పాల్గొన్నారు.

'ఎర్ర జెండాతోనే కార్మిక రాజ్యం సాధ్యం'

నిజాంపేట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట కార్పొరేషన్‌లోని డంపింగ్ యార్డ్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలబిందెల శ్రీనివాస్ ఎర్రజెండా ఎగురవేశారు. కార్మిక రాజ్యం ఎర్ర జెండాతోనే సాధ్యమవుతుందన్నారు. భాగ్యమ్మ,నర్సమ్మ,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.